# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 19 మే 2023


## జిల్లాను ప్రమాదరహిత జిల్లా తీర్చిదిద్దడమే లక్ష్యం



**కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:**

జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనోవేదన లాంటి దుస్థితి ఎవరికీ రాకూడదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసీ



**పెండ్లిమర్రి, మే 18, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ తహసీ ల్దార్ ఉదయ్‌బాస్కర్‌ను పలు విషయాలు అడిగి తెలుసు కున్నారు. కార్యాలయం ముందు భాగంగా మరమ్మతులు చేసి పరిశుభ్రం చేయ డంతో జేసీ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి అవకాశాలకు కొదవలేదు

## కొప్పర్తి జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన

## ఎం.పి. వై.ఎస్ అవినాష్ రెడ్డి





**కడప, మే 18 ప్రభాతవార్త :**

కొప్పర్తి పారిశ్రామిక వాడలో నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పాటు ఉత్పత్తులు కూడా ప్రారంభం అయ్యాయని.. జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ లేదని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం కొప్పర్తిలోని 540 ఎకరాల్లో ఏర్పాటైన వైఎస్ఆర్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో.. వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను కలెక్టర్ విజయ్ రామరాజుతో కలిసి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఎంసిలో రెండు లక్షల చదరపు అడుగుల్లో ఏపీఐఐసి వారు నిర్మించిన షెడ్లలో "డిక్సన్ కంపెనీ" సంస్థ ఇటీవలే ప్రారంభించిన సీసీ కెమెరాల ఉత్పత్తులను ఎంపీ, కలెక్టర్లు పరిశీలించారు. సీసీ కెమెరాల నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలన్నారు. అలాగే వారు పారిశ్రామిక వాడలో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దు తున్నారన్నారు. అందులో భాగంగంగానే.. కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" ను తీర్చిదిద్దుతున్నారని అందుకు తగ్గట్టుగా వివిధ పరిశ్రమలు ఇక్కడ రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఎలక్ట్రానిక్ హబ్ ఏర్పాటులో భాగంగా డిక్సన్ నిర్మించిన కంపెనీలో సీసీ కెమెరాల ఉత్పత్తి కూడా ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. అంతేకాకుండా.. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందనున్నాయన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పురోగతితో రాష్ట్ర ముఖ్యమంత్రి కల త్వరలోనే సాకారం కానుదన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, సికే దిన్నే తహసీల్దార్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వే రాళ్ళు నాటే పక్రియను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి





**రాయచోటి, మే 18 ప్రభాతవార్త :**

రీ సర్వే ప్రక్రియలో భాగంగా సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాల స్టేజి కన్వర్షన్ ఉండేలా వేగవంతం చేయాలన్నారు. స్పందన (గ్రీవెన్స్) లను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. పర్యాటక శాఖకు చెందిన భూమి అలియనేషన్ త్వరితగతిన చేయాలన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం అర్జీలను సకాలంలో నాణ్యతగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ....జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తప్పనిసరిగా బియాండ్ ఎస్ ఎల్ ఎకు వెళ్లకుండ సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేసేలా వివిధ స్టేజిలో ఉన్న వాటిని పూర్తి చేసే దిశగా వేగవంతం చేయాలన్నారు. స్టేజి వారీగా పురోగతి ఉండాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న జగనన్న భూహక్కు - భూ రక్ష రీసర్వేలో రెండవ ఫేజ్ గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, వెక్టరైజేషన్ డిఎల్ ఆర్ పబ్లిష్ చేయడం హక్కు పత్రాలు అందజేయడం వంటివి సకాలంలో పూర్తి అయ్యేలా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. మొదటి ఫేజ్ కింద రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిన వాటికి రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## వచ్చే ఎన్నికలు వైసిపికి అంతామయాత్ర

### జగన్ పాలనలో అంతా అభద్రత - మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి, మే 18 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రజలందరూ అభద్రతాభావంతో ఉన్నారని దీంతో వచ్చే ఎన్నికలు వైసిపికి అంతిమయాత్ర అవుతుందని రమేష్ కుమార్ రెడ్డి ఘాటుగా విమర్శించారు రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలో మున్సిపాలిటీ, ప్రతి పల్లెలో తాను రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం ద్వారా వెళ్ళినప్పుడు ప్రతి ఒక్క ఓటర్ నుండి ఈ పరిపాలన మాకొద్దు ఇదేం కర్మ మన రాయచోటి నియోజకవర్గానికి అని వారి నోట వినిపిస్తున్న మాట అన్నారు. రాయచోటిలో పట్టణంలో మంచినీటి సమస్య ఉండడంతో బిందె 12 రూపాయలు పెట్టి కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు వెలిగల్లు ద్వారా వచ్చే నీటిని తాగడానికి అనుకూలంగా లేవన్నారు ఆ నీటిలో పురుగులు ఉండటం వల్ల కేవలం ఒక్క గృహ అవసరాల కోసమే వాడుతున్నామని ప్రజలు చెప్తున్నారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. అక్కడ భూకబ్జాలు పేదవారికి ఇచ్చే రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి స్థలాల కోసం భారీ ఎత్తున అవినీతి కార్యక్రమాలు కు పాల్పడి లక్షలాది డబ్బు వాలంటీర్ల ద్వారా వసూలు చేయడం జరిగింది అని ప్రజలు తమ దృష్టికి తెచ్చినట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. కొన్ని వార్డులలో మొత్తం సిమెంట్ రోడ్లను ధ్వంసం చేసి కొద్దిపాటిగా డ్రైనేజ్ వేసి మిగతా డ్రైనేజీ పూర్తి చేయకుండా వదిలేయడంతో మురికి నీరు అంతా రోడ్లపై ప్రవహించి వార్డులన్నీ కూడా బురదమయ్యాయని తాను ప్రత్యక్షంగా చూసినట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. అందర్నీ నిరుపేదలుగా చేసిన జగన్మోహన్ రెడ్డితో వచ్చే ఎన్నికల్లో మన పోరాటమని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. జగన్ మద్యంతో పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని తాగిన ప్రతి ఒక్కరు అనారోగ్యానికి గురవుతున్నారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు ఆర్టీసీ చార్జీలు కరెంటు చార్జీలు ఇంటి పన్ను చెత్త పన్ను పెంచారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక కంపెనీ వచ్చిందా ఒక ఉద్యోగం వచ్చిందా ఇలా అయి తే నిరుద్యోగులు ఎలా బతుకుతారని రమేష్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు సమస్యలు స్థానికంగా ఉన్న కలెక్టర్లకు, ఉన్నత అధికారులకు తెలియజేసిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా మండల రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు

## పనులను నాణ్యతగా చేపట్టాలి అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్



**రామాపురం, మే 18 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా పోలీస్ శిక్షణ కేంద్ర పనులను నాణ్యతగా చేపట్టాలని అధికారులకు అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ అధికారులకు సూచించారు. మండలం లోని గువ్వల చెరువు పంచాయితీ ఘాట్ రోడ్డు లోని శివాలయం వెనుక భాగమున ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం పనులను గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలమును చదునుగా చేసి పోలీస్ శిక్షణ కేంద్రానికి అనుకూలంగా ఉండే విధంగా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. స్థలం విషయంపై వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం పోలీస్ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపుపై మెరుపు దాడులు

- పలు భూ సమస్యలు పరిశీలన
- ఎన్‌హెచ్ రోడ్డు పనులు, స్మశాన వాటిక స్థలాలు పరిశీలన
- సబ్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్



**ఓబులవారిపల్లె, మే 18, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలంలోని పలు భూ సమస్యలను, అక్రమ మట్టి తరలింపుపై మెరుపుదాడులు చేపట్టి భూ సమస్యలను రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతులు లేకుండా అడ్డగోలుగా మట్టి ఇటుకల బట్టీలకు తరలింపుపై కన్నెర్ర చేశారు. పెద్దఓరంపాడు పంచాతీ, రాళ్లచెరువుపల్లి, ఎల్లాయపల్లె తదితర పంచాయతీల్లో చెరువుల్లోని విలువన మట్టిని అక్రమంగా తరలిస్తు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. మట్టిని తవ్వుతున్న జేసీబీని సీజ్ చేశారు. అనంతరం లింగిరెడ్డిపల్లె స్మశానవాటిక, పెద్దఓరంపాడులోని పలు భూ ఆక్రమణలు, నేషనల్ హైవే, గాదెల, చిన్న ఓరంపాడు రోడ్డు పనులను పరిశీలించారు. అంతేకాకుండా రెవెన్యూ పరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీర్‌మున్నీ, వీఆర్వోలు పెంచలయ్య, హరి, శివప్రసాద్, నరసింహులు, మణికంఠ, శ్రీనివాసులు, వెంకటకృష్ణయ్య, ఆర్ఐ రామ్మోహన్, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి

### ఇద్దరి పరిస్థితి విషమం - మరో 12 మందికి గాయాలు



ప్రమాద స్థలంలో పడి ఉన్న ట్రాక్టర్

**నందలూరు, మే 18 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని పట్లంపల్లి నుండి కోనాపురం గ్రామం మిసులపెట్టమ్మ ఆలయానికి గురువారం ఆ గ్రామానికి చెందిన 15 మంది కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఎపి04బికె 3900 నంబరు గల ట్రాక్టర్‌లో బయలుదేరారు. సోమశిల వెనుకజలాల ప్రాంతం దగ్గర రాళ్లు పెద్దవిగా, రహదారి సరిగా లేని కారణంగా వెళుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టింది. అందులో ఉన్న అందరూ ఒక్కసారిగా కింద పడి ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ చెన్నకేశవ, ఎఎస్ఐ శంకర్‌నాయక్, కానిస్టేబుల్ దర్బార్‌బాషాలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలయ్య(65) అనే వృద్ధుడు మృతి చెందగా క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి స్విమ్స్‌కు తరలించి, మరో 12 మందికి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

### కలెక్టర్ విజయ్ కుమార్ రామరాజు





**కడప, మే 18 ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పక పాటించి.. 18 ఏళ్ళు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం విజయవాడ నుంచి పెండింగ్ లో ఉన్న ఫామ్-6,7,8 క్లైములు, కొత్త రివైజ్డ్ వర్షన్, వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలతో.. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్ విజయ్ రామరాజుతో పాటు గంగాధర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా.. పెండింగ్ లో ఉన్న ఫామ్-6,7,8 క్లైములు త్వరగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కొత్తగా రివైజ్డ్ వర్షన్ ఈఆర్ఓ నెట్ వర్షన్ 2.0కు సంబంధించి ఎలాంటి అనుమానాలు, సమస్యలు వున్నా తెలియజేయాలన్నారు. రానున్న సాధారణ ఎలక్షన్లు ఎలా నిర్వహించాలి ? అనేదానిపై ఎస్ఓపిలను సిద్ధం చేయాలని పలువురు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు ఎక్కడ భద్రపరుస్తున్నారనే విషయాలపై కూడా సమీక్షించారు. విసి అనంతరం కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. ఎన్నికల కమిషనర్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలి ఆదేశించారు. కొత్త నిబంధనల మేరకు ఇకమీదట సంవత్సరంలో నాలుగు దఫాలుగా ఓటరు జాబితాను ఎన్నికల కమీషన్ విడుదల చేయనుందని.. అందుకు అనుగుణంగా.. 18 ఏళ్ళు నిండిన యువతకు ఖచ్చితంగా ఓటు హక్కును కల్పించేందుకు అవగాహన పెంచాలన్నారు. ఈవిఎంలు భద్ర పరుచుటకు గోడౌన్‌లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు అందుబాటులో ఉండేలా చూడాలనీ, అధికారులను ఆదేశించారు. క్లైయిమ్స్ పెండింగ్ ఫారం 6,7,8 ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం పాటించి సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలన్నారు.

## ఏపీఎండీసీకి అప్పు ఎప్పుడైనా ముప్పే..

- పేరుకుపోతున్న బకాయిలు - ఏటా పెరిగిపోతున్న రుణ భారం
- బంగారు బాతును తలపిస్తున్న వైనం - మేలుకోని యాజమాన్యం
- ఏపీఎండీసీ అధికారులు పాత పద్ధతి మానాలని అంటున్న ఆర్థిక విశ్లేషకులు

**ఓబులవారిపల్లె, మే 18, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ కొందరి కాంట్రాక్టర్లకు వ్యాపారులకు అప్పులు ఇచ్చి ఇబ్బందులు పడడంతో సంస్థకు అప్పుడు ఎప్పుడైనా ముప్పే అంటూ ఆర్థిక విశ్లేషకులు జోష్యం చెబుతున్నారు. అంతేకాకుండా గతంలో ఉన్న ఎండీలు వారి వారి మెప్పు కోసం స్వలాభాల కోసం నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా ఏదో ఒక నెపంతో షూరిటీల ద్వారా వేల టన్నుల్లో అప్పులు ఇచ్చారు. అయితే కొంత మంది పల్వరైజింగ్ మిల్లుల యజమానులు అప్పులు తీసుకొని వ్యాపారాలు చేసి ఆ తరువాత సంస్థకు అప్పు కట్టక ఎగనామం పెట్టారనే ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుత పై అధికారులు పాత పద్ధతినే అవలంభిస్తూ బంగారు బాతును తలపించేలా వ్యాపారం చేసుకోకుండా బంగారు బాతును వధించి వక్క సారిగా బంగారు గుడ్లు తీయాలనే ఉద్దేశంతో ఏపీఎండీసీని అప్పుల ఊబిలో కూరుకునేలా చేస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. అధికంగా రోజు రోజుకు సంస్థకు రుణభారం పెరిగిపోతోందని చెప్పవచ్చు. ఏటా కోట్లాది రూపాయల రుణ భారంతో అప్పులు ఇచ్చి ఆ తరువాత వారి వద్ద నిష్ఠూరం పొందడంతో పాటు కొందరు యజమానులతో ఏకంగా సంస్థ అధికారులపై నిప్పులు చెరుగుతూ విమర్శలు చేస్తుండడం వెనక ఆశ్చర్యం కలిగిస్తోందని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పు ఇచ్చి ఆ తరువాత రికవరీ చేయాలంటే తలపానం తోకకొస్తోందని డీపాజిట్లు చేసిన వారికి ఏవైనా బలమైన షూరిటీలు ఉంటే తప్ప అప్పులు ఇవ్వలేమని తేల్చి చెబుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో కొంత మంది అప్పుల కోసం విజయవాడ ఏపీఎండీసీ కార్యాలయం చుట్టూ

(మిగతా IVవ పేజీలో)

## వైసీపీ నుంచి తెదేపాలోకి వలసలు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జాతీయనేత నల్లారి



తెదేపా లోకి ఆహ్వానిస్తున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

**పీలేరు, మే 18 ప్రభాతవార్త:**

మండలంలోని జాండ్ల గ్రామం నుంచి ప్రముఖ వైసీపీ నాయకులు తెదేపా కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా జాతీయ నేత, నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జాండ్ల గ్రామం వైసీపీ నాయకులు బాబ్జిరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి , సిద్దారెడ్డి, పలువురు ప్రముఖులతో పాటు రవినాయక్, దేవేంద్ర, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కిశోర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కట్టలేని వైసీపీ ప్రభుత్వం ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారన్నారు. మూడు రాజధానులు పేరుతో కాలం గడుపుతున్న జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివద్ధి వైపు కన్నెత్తి చూడటం లేదంటున్నారన్నారు. పార్టీలోకి చేరిన కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నివిధాల అందరికి అండగా ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోటపల్లె బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డిబాషా, పురం రామమూర్తి, అమరనాథరెడ్డి, సురేష్‌కుమార్, లక్ష్మీకర, రెడ్డెప్పరెడ్డి, శ్రీనాథరెడ్డి, సురేంద్ర, రాజ, మల్లి, పురుషోత్తం, సందీప్, బొజ్జిరెడ్డి,, కాంతమ్మ, చంద్రయ్య, రమాదేవి, స్వర్ణ, హేమావతి, రమణ, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు



నిందితున్ని అరెస్టు చూపుతున్న పోలీసులు

**మదనపల్లెక్రైం, మే 18 ప్రభాతవార్త:**

ఆస్థి విషయమై గొడవల కారణంగా సొంత బావపై బావమరిది గొంతుకోసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితున్ని గురువారం అరెస్టు చేసినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. పుంగనూరులోని తాటిమాకులపాలెంకు చెందిన శంకరప్ప అలియాస్ శంకర్‌ను అతని సోదరి శివకుమారికి మద్య తండ్రి ఇచ్చిన ఆస్థి సరిహద్దుల విషయమై వివాదం ఉంది. ఈ నేపధ్యంలో తనకు కారణమైన తన చెల్లెలు భర్త అయిన రామక్రిష్ణ అని అతను కక్ష పెంచుకొన్నారు. ఈ నేపథ్యంలో అతన్ని చంపేందుకు పథకం వేసుకొని ఈనెల 17వ తేది సాయంత్రం అంకిశెట్టిపల్లె పంచాయితీ పప్పిరెడ్డిపల్లెలో ఉన్న చెల్లెలు ఇంటికి వెళ్ళాడు. అక్కడ అతన్ని చంపేందుకు వీలుకాకపోవడంతో మాయమాటలు చెప్పి అతన్ని బస్టాండు వరకు వదలాలని నమ్మించాడు. దీంతో రామక్రిష్ణ తన ద్విచక్రవాహనంలో శంకరప్పను బస్టాండుకు తసుకొచ్చి వదిలేందుకు వచ్చాడు. ఆర్టీసి బస్టాండు వెనుకన ఉన్న బ్రాంచిరోడ్డు వస్తూనే మందుగా తనతో పాటు తెచ్చుకొన్న కత్తితో శంకరప్ప ఉన్న బావమరిది రామక్రిష్ణ గొంతుకోసి పరారయ్యాడు. డిఎస్‌పి కేశప్ప అదేశానుసారం తనతో పాటు, ఎస్ఐ లోకేష్‌రెడ్డిసిబ్బంది నిందితుడి కోసం గాలింపు చేపట్టామన్నారు. గురువారం మద్యాహ్నం నిందితుడైన శంకరప్ప ఎస్టేట్ సమీపంలోని బస్టాండు వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో వెళ్ళి అరెస్టు చేశామన్నారు. నిందితుడి వద్ద నుంచి రక్తపు మరకలున్న షర్టుతో పాటు హత్యాయత్నానికి వినియోగించిన కత్తిని, అతని వద్ద ఉన్న రూ.150నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. పట్టణంలో ఎవరైనా ఆస్థి విషయమై గొడవలుపడినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా వారిపై రౌడీషీటుతోపాటు పీడియాక్టు తెరుస్తామన్నారు. ఇందులో భాగంగానే శంకరప్పపై రౌడీషీట్లు తెరవనున్నట్లు సిఐ తెలిపారు.

## ఆర్మీ జవాన్ భౌతిక కాయానికి నివాళి

**లక్కిరెడ్డిపల్లె, మే 18, ప్రభాతవార్త:**



కన్నీటి పర్యంతము నడుమ ఆర్మీ జవాను దేవేంద్ర (25) అంత్యక్రియలు గురు వారం స్వగ్రామమైన సోమల వాండ్ల పల్లెలో జరిగాయి. మండలం లోని మద్దిరేవుల గ్రామం సోమల వాండ్లపల్లెకు చెందిన ఆర్మీ జవాను సోమల దేవేంద్ర(25) భౌతిక కాయానికి గురువారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, రామాపురం ఏపీవో మద్దిరేవుల సురేంద్రనాథ్‌రెడ్డిలు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పీలేరు వంటిళ్లు వద్ద మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న ఆర్మీ జవాను దేవేంద్ర భౌతిక కాయం బుధవారం స్వగ్రామమైన సోమలవాండ్లపల్లెకు చేరుకోవడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. దేవేంద్ర భౌతిక కాయం వద్ద తల్లిదండ్రులు సోదరులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు. దేవేంద్ర మరణ వార్త గ్రామంలో కలచివేసింది. దేవేంద్ర భార్య 8 నెలల గర్భిణీ కావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడం కలచివేసింది. ఆర్మీ జవాను మరణవార్త తెలుసుకున్న వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అతని భౌతికకాయానికి నివాళులు అర్పించారు. మద్దిరేవుల గ్రామ ఉప సర్పంచ్, సంజీవం రెడ్డి, వెంకట రామిరెడ్డి, చిన్న వెంకటరమణ, రమణయ్య నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించండి

**లక్కిరెడ్డిపల్లె, మే 18, ప్రభాతవార్త:**



గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్డు, ఆకు కూరలు మంచి పౌష్టికాహారం ఇచ్చే ఆహారం అందించాలని జిల్లా శిశు సంక్షేమశాఖాధికారి ధన లక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాకులారం, మిద్దికాడపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు శ్రీమంతం చేశారు. అనంతరం ఆమె గర్భవతులకు, బాలింతలకు అందించే ఆహార విషయాలపై అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ప్రతి నెలా గర్భవతు లకు ఐరన్, విటమిన్ మాత్రలు తప్పకుండా అందించాలని వాటి వలన రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు అందాల్సిన బాలామృత ఆహారం సక్రమంగా అందించాలన్నారు. సకాలంలో కేంద్రాలు తెరచి ఉంచాలన్నారు. ఏది తేడా వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అదే గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రా న్ని పరిశీలించారు. గ్రామాలలో అంబాసిడర్లు తప్పకుండా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పట్నాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు దాదాబీ, అరుణ కుమారి, సుజాతమ్మ, పంచాయతీ కార్యదర్శి ఇమంబాషా, హెల్పర్ అసిస్టెంట్ గణేష్, మహిళా పోలీసు నందిని, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**– డీఎస్పీ మహబూబ్‌బాషా**

**కలికిరి, మే 18, ప్రభాతవార్త:**



పోలీసులు తమ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా పోలీసు సిబ్బందిని హెచ్చరించారు. గురువారం కలికిరి పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసులకు చెందిన రికార్డులు పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులకు చెందిన రికార్డులు సక్రమంగా లేవని సిబ్బంది తీరుపై డీఎస్పీ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసులు సమస్యలపై స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. బాధితుల సమస్యలు విని వాటిని ఎప్పటి కప్పుడు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. విధి నిర్వహణలో ఎలాంటి తప్పులు చేసినా ఉన్నతాధికారులకు రిపోర్టు పంపడం జరుగుతుందని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో వాల్మీకిపురం ఇన్‌ఛార్జి సీఐ నాగేంద్ర, కలికిరి ఏఎస్సై మధుసూదనాచారి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ పెద్దిరెడ్డి కుటుంబమే

**బి.కొత్తకోట, మే 18, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో వెనకబడిన తంబళ్లపల్లెను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆదర్శవంత మైన నియోజకవర్గంగా అభివృద్ధి చేసి కేరాఫ్ అడ్రస్‌గా పెద్దిరెడ్డి కుటుంబం నిలిచిందని రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ సురేంద్ర నాథ్ కొనియాడారు. ఆయన గురు వారం మీడియాతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ గ్రామాన సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపడుతూ ఆదర్శమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతున్నారని పేర్కొన్నారు. శంకర్ యాదవ్ హయాంలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా టీడీపీ కార్యకర్తల వద్దే అవి చేస్తామని చెప్తాం అంటూ మామూళ్లను దండుకొని ఎన్నికలు అయిన తరువాత ఓడిపోయిన శంకర్ యాదవ్ మూడేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు కనపడకుండా పోయిన విషయం ప్రజలు మరిచిపోలేదన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ రహదారులతో పాటు ప్రధాన రహదారులను విస్తృతంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే రోడ్లు వేయడంలో తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డికి సాధ్యమైందన్నారు. అభివృద్ధికి మారు పేరైన ద్వారకనాథ్‌రెడ్డి గురించి మరోమారు నీవు కానీ, టీడీపీ నాయకులు కానీ, నారా లోకేష్ కానీ మాట్లాడితే వైసీపీ నాయకులమైన మేము ఊరు కునే ప్రసక్తే లేదని తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గతంలో ఏమీ చేయలేక ఇంకా ఏమి చేస్తామో చెప్పుకోలేక టీడీపీ నాయకులు అవాకులు, చవా కులు పేలుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని టీడీపీ నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో వేల కిలోమీటర్ల రోడ్లు వేశామని, ముదివేడు రిజర్వాయర్ కూడా క్లియర్ చేసి ప్రజలకు అందుబాటులోకి మా ప్రభుత్వం తెస్తుందని ఆయన అన్నారు.

## 25న వాహనాలు వేలం

**ప్రొద్దుటూరు క్రైం, మే 18, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈనెల 25వ తేదీన వేలం వేయనున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీవో వారు పరీక్షించి నిర్ణయించిన ధర మేరకు 25వ తేదీ ఉదయం 11 గంటలకు వన్‌టౌన్‌లో ఏఎస్పీ ఆదేశాల మేరకు వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని తెలిపారు. పలు కంపెనీలకు చెందిన పలు కంపెనీల మోటారు బైకులు, కార్లు, లారీలు ఉన్నాయన్నారు.

## గుడిపాడులో స్పందన

**దువ్వూరు, మే 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో గురువారం స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వారంలో సోమ, గురువారాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాల మేరకు సచివాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామ సచివాలయ పరిధిలో సమస్యలు పరిష్కారం కానిపక్షంలో జిల్లాకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చదువుపట్ల ఆసక్తి కలిగి ఉండాలి

**దువ్వూరు, మే 18, ప్రభాతవార్త:**



పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించి తెలిపారు. లెక్కలు, సైన్స్, ఇంగ్లీష్ లలో మార్కులు సాధిస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## అభాగ్యురాలుకి అంత్యక్రియలు

**కాశినాయన, మే 18 ప్రభాతవార్త :**



ఎవరూ లేని అభాగ్యురాలైన మహిళకు వివేకానంద ఫౌండేషన్ వారే ఆత్మ బంధువులై ఆమెకు కాటి వరకూ సాగనంపి మానవత్వాన్ని చాటుకున్నారు. యువకుల సేవా భావానికి స్థానికులు వారిని అభినందించారు. వివరాలలోకి వెళితే... నరసాపురం గ్రామానికి చెందిన పాలకొలను నారాయణమ్మ (45)కు అమ్మా, నాన్న లేరు. చాలా ఏళ్ల క్రితం భర్త వదిలేశాడు. కూలీ నాలీ పని చేసు కుంటూ జీవనం సాగించే నారాయణమ్మ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. దూరపు బంధువులు ఉన్నా అంత్యక్రియలు చేసేందుకు ఎవరూ ముం దుకు రాకపోవడంతో స్థానికులు, వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డికి సమాచారం అందించారు. హుటా హుటిన ఆయన తమ సంస్థ సభ్యులతో కలిసి గురువారం ఉదయం నారాయణమ్మకు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, సాదన ప్రభాకర్‌రెడ్డి, సుంకే వెంకటేశ్వర్లు, వజ్జ ప్రసాద్ పాల్గొని ఆమెకు అంత్యక్రియలు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.

## భిక్షాటన కూడా నేరమే

**బద్వేలు లీగల్, మే 18 ప్రభాతవార్త :**

భిక్షాటన, యాచన, తిరుపమెత్తటం పర్యాయ పదాలు. మానవ సమాజం ఎరిగిన వృత్తులన్నిటిలోకి యాచక వృత్తి అతి నికృష్ణమైనది. సభ్య సమాజంలో ఇది సాంఘీక నేరంగా పరిణమించినది. యాచన స్వయంగా తానుగానీ, తన ఆధీనంలో ఉన్న చిన్న బాల బాలికల ద్వారా గానీ చేసినా, యాచించినా, దానాన్ని స్వీకరించినా అట్టి సంపాదన కోసం ఎన్నో వేషములు వేయడం, పాడడం, నృత్యం చేయడం, భవిష్యవాణి లాంటివి చెప్పడం, హస్తలాఘవం చూపడం, జన బాహుళ్యంలో ప్రచారమున్న రూపాలుగా ఉన్న వస్తువులను అమ్మచూపడం, ముష్ఠి కోసం పుండ్లు, గాయాలు, అవయవముల అస్తవ్యస్థ రూపములను, అంగ వైకల్యములను ప్రదర్శించడం, ఇట్టి ప్రదర్శనకు జంతువులను, మానవులను మాధ్యముగా ఉపయోగించడం, జీవనాధారానికి వేరే దారి లేక దిమ్మరిగా తిరగడం, ఒకే చోట కదలకుండా ఉంటూ చూచువారికి ముష్ఠి ఆశిస్తున్నారని భావన కలిగించడం, పిల్లలను, జంతువులను ముష్ఠిని గానీ, దానమును గానీ పొందేందుకు ఉపయోగించడం, వ్యక్తుల నివాస స్థలమునకు దానమును పొందుటకు, యాచించుటకు ప్రవేశించడం సాంఘీక నేరంగానే పరిగణించబడుతాయి. ఏ వ్యక్తి కూడా బహిరంగ ప్రదేశములలో భిక్షమెత్తరాదు. ఎవరైనా భిక్షమెత్తుచూ కనిపించినా ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్–1977 నందలి అమెండ్మెంట్ యాక్ట్–12 ప్రకారమున్నూ, ఈ చట్టంలోని సెక్షన్–27 క్రింద శిక్షార్హు లు కాగలరు. ఇందుకు 6 మాసముల కన్నా తక్కువ కాకుండా 2 సంవత్సరముల కన్నా మించకుండా జైలు శిక్ష, జరిమానా విధించవచ్చును. రెండవ సారి కూడా ఇదే నేరం చేసినా 2 సంవత్సరముల కన్నా తక్కువ కాకుండా 3 సంవత్సరములు మించకుండాన్నూ, మూడవ సారి కూడా నేరం చేసినా 3సంవత్సరములు తక్కువ కాకుండా 5 సంవత్సరములు మించకుండా కారాగార శిక్ష విధిం చవచ్చును. ఎవరైనా యాచించుటకు లేదా భిక్షమెత్తుటకు వినియోగించినా, నియ మించినా భిక్షమెత్తునట్లు చేసినా సెక్షన్–28 ప్రకారము 2 సంవత్సరములు కనీస కారాగార శిక్ష మొదలు 7 సంవత్సరములు మించని కారాగార శిక్ష కూడా కలదని గ్రహిస్తూ భిక్షాటన నివారణకై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొనుట సముచితము.

## ద్రవ పదార్థాలు బాగా తీసుకోవాలి

**ప్రొద్దుటూరు అర్బన్ మే 18, ప్రభాతవార్త**



సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంటల్ సొసైటి (సిర్డ్స్) ఆద్వర్యంలో పట్టణ శివారులోని వారు ప్రాంతమైన బొల్ల వారం జగనన్న కాలనీ లోని కార్మికులు (బెల్దారి) వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం సిర్డ్స్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి అవగా హన కల్పించారు. శరీర ఉష్ణో గ్రత 105.1 కంటే ఎక్కువగా ఉండటం, నీరసంగా ఉంటు తడబడటం, చర్మం పొడి భారడం, మూత్రం గాడ పసుపు రంగులో ఉండి, మంటగా రావడం, సొమ్మ సిల్లిపోవడం వంటి లక్షణాలు ఉంటా యన్నారు. కారణం నీరు తక్కువగా వాడుకోవడం, మత్తు పానీయాలు ఎక్కువగా సేవించడం, ఎండలో ఎక్కువగా తిరగడం, వృద్ధులలో వయస్సుకు సంబంధించిన శారీరక మార్పులు జరగడంజరగడం వుంటాయని వివరించారు. నివారణ చర్యలలో భాగంగా ఎండలో ఎక్కువగా తిరగరాదని, నీరు, ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసికోవాలని, దీని వల్ల శరీరం డీ హైడ్రేషన్ కు గురి కాకుండా కాపాడుకో వచ్చని సూచించారు. మత్తు పానీ యాలు సేవించరాదని, మద్యం సేవించడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని తెలిపారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని ఆహారం తక్కు మోతాదు లోదు ఎక్కువసార్లు తీసుకోవాలని వివరించారు. వడదెబ్బ సోకిన వ్యక్తిని మొదట చల్లని నీడ వున్న ప్రదేశానికి తరలించాలని, శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడిగుడ్డతో ఎక్కువసార్లు తుడవాలని, ఎక్కువ ద్రవ పదార్థాల ఇవ్వాలని, వీలైనంత తొందరగా ఆసుపతికి తరిలించాలని తెలిపారు. అనం తరం కార్మికులకు గ్లూకోస్ మరియు ఓఆర్ఎస్ పంపిణి చేశారు. కార్య క్రమం లో సిర్డ్స్ సొసైటీ సభ్యులు రాజు, రమణమ్మ, చంద్ర ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంపై బిజెపి వ్యతిరేక జెండా

**రైల్వేకోడూరు రూరల్, మే 18 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వంపై నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలనే ఉద్దేశ్యంతో బిజెపి నాయకులు వ్యతిరేక అజెండాను స్థానిక ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్‌కు బిజెపి నాయకులు సాయిలోకేష్, రమేష్‌నాయుడు, గద్దం చెంగల్‌రాజు, జయప్రకాష్ నారాయణ వర్మ, సుబ్బరాజు వినతిపత్రాన్ని అందజేశారు. పూర్తిస్థాయిలో వైసిపి ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు విరక్తి చెంది ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా తప్పక వైసిపి ప్రభుత్వం కుప్ప కూలుతుందని వారు అన్నారు. దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి పేదల సేవ కు అంకితభావంతో పని చేస్తున్నారని, సుభిక్ష పాలనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీనేనని అన్నారు. ముఖ్యంగా వైసిపి ఆగడాలను ఎండగట్టాలనే ఉద్దేశ్యంతో రైల్వే కోడూరు నియోజకవర్గంలో అసెంబ్లి కన్వీనర్ గద్దం చెంగల్‌రాజు ఆధ్వ ర్యంలో వందలాదిమంది బిజెపి కార్యకర్తలు నిరసనను వ్యక్తం చేస్తూ స్థానిక పోలీసుస్టేషన్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. రాబోయేది బిజెపి పాలన అని రాష్ట్ర ప్రజలు ప్రధానమంత్రి, హోంశాఖ మంత్రి అమిత్‌షాపై చక్కటి నమ్మకాన్ని ప్రజలు పెట్టుకొని ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, శంకర్‌రాజు, చలపతి, శ్రీనివాసులు, గౌరీకుమార్, బత్తల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## కొత్తకోడూరు గంగజాతరలో పంతగాని

**రైల్వేకోడూరు రూరల్, మే 18 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని కొత్తకోడూరులో గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. మొక్కులు చెల్లించేందుకు వెళ్లిన రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంత గాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీకి చెందిన హేమరాజ్, బిసి నాయకులు ఎం.అమర్, దళిత నాయకులు కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, హరి, చిగురుపాటి శంకర పాల్గొన్నారు.

## ముద్దనూరు పోలీస్‌స్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు

**ముద్దనూరు మే 18, ప్రభాతవార్త**



ముద్దనూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలపు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముద్దనూరు పోలీస్ స్టేషన్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ముద్దనూరు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మృతి

**కడప మే 18, ప్రభాతవార్త**



కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎస్ రెడ్డి (87) నిన్నటి రోజున 17.05.2023 వ తేదీన మృతి చెందారని కళాశాల ప్రదానాచార్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ చెన్నైలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచా రనీ, దేశంలో అత్యున్నత విద్యా సంస్థ ఐఐటి ఖరగ్ పూర్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులుగా రెండు దశాబ్దాలు పనిచేశారని, సివిల్ ఇంజనీరింగ్ లో మంచి నిష్ణాతులైన డాక్టర్ సీ ఎస్ రెడ్డి గారు, కే ఎస్ ఆర్ ఎం కళాశాలకు 1981 నుండీ రెండు దశాబ్దాలుగా ప్రధాన ఆచార్యులుగా సేవలందించి కళాశాల అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేశారని, కొనియాడారు. అనం తరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లడుతూ ఈ కళా శాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరనీయమని కొనియాడారు. ఆయన మృతికి సంతాప సూచికంగా కళాశాల విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది, ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

## రైల్వేగేటు మెన్‌పై యువకులు దాడి

**వాల్మీకిపురం, మే 18 ప్రభాతవార్తః**

రైల్వేగేట్‌మెన్‌పై యువకులు దాడిచేసిన సంఘటన గురువారం వాల్మీకిపురం పట్టణంలోని నిమ్మనపల్లెరోడ్డులోని రైల్వేగేటు వద్ద చోటుచేసుకుంది. వివరాలు వాల్మీకిపురం రైల్వేస్టేషన్‌లో గేటుమెన్‌గా పనిచేస్తున్న వాసుదేవరెడ్డి గురువారం స్థానిక నిమ్మనపల్లెరోడ్డులో విధులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో రైలు వస్తుండటంతో సిగ్నల్ రావడంతో గేటు మూసివేశారు. ఈక్రమంలో ముగ్గురు యువకులు సిగ్నల్ ఇవ్వకనే గేటుమెన్ రైల్వే గేటు తెరవాలని గొడవకు దిగారు. ఇది కాస్త మాటల యుద్ధంగా మారి యువకులు గేటుమెన్‌పై దాడి చేశారు. ఈ విషయమై గురువారం బాధితుడు వాసుదేవరెడ్డి తనపై దాడిచేసిన ముగ్గురు యువకులపై స్థానిక ఏఎస్సై లీలావతమ్మకు ఫిర్యాదుచేశారు. ఏఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు అమ్మాయిలు అదృశ్యం

**వాల్మీకిపురం, మే 18 ప్రభాతవార్తః**

ఇద్దరు అమ్మాయిలు అదశ్యమైన సంఘటన మండలంలోని ఓబులంపల్లెలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఓబులంపల్లెకుచెందిన నీరజ(19) వాల్మీకిపురం ఎన్టీ ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది ఈమె చెల్లెలు సంగీత (17) మదనపల్లె బాలికల ఇంటర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. వీరికి తల్లిదండ్రులు లేకపోవడంతో నానమ్మ లక్ష్మీదేవమ్మ వద్ద ఉంటున్నారు. ఇద్దరికి వేసవి సెలవులు ఉండటంతో నానమ్మ ఇంటి దగ్గరే ఉంటున్నారు. గురువారం ఉదయం ఇంటి నుంచి అదశ్యం అవడంతో బాధితురాలు లక్ష్మీదేవమ్మ తన మనువరాలు ఇద్దరు గురువారం ఉదయం నుంచి అదశ్యమైయ్యారని స్థానిక ఏఎస్సై లీలావతమ్మకు ఫిర్యాదుచేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తుంది.

## అన్నమాచార్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుబ్బన్న మరణం తీరని లోటు

**బద్వేలు, మే 18 ప్రభాతవార్త**



అన్నమాచార్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు వై సుబ్బన్న మరణం సంగీతానికి చీరలు లోటని పలువురు సంగీత కళాకారులు పేర్కొన్నారు. తన ఇంటి పేరుని సంగీత వాయిద్య పరికరం పేరుగా మార్చుకొని ఈ బద్వేలు ప్రాంతంలో చాలామంది కళాకారులను తయారు చేసి నిస్వార్థంగా కలను నేర్పించినటువంటి గొప్ప తబలా విద్వాంసుడు సుబ్బన్న గార ని అన్నమాచార్యాలని కళానికేతన్ సభ్యులు సుబ్బన్న శిష్యులు మరియు సహచరులు ఆయన సంగీత సేవలను కొనియాడారు ఈ సందర్భంగా అన్నమాచార్య కళానికేతన్ సభ్యులు కే ఓబులేసు, ఎం సునీల్ కుమార్, టీ శ్రీనివాసులు సీనియర్ కళాకారులు అన్నమయ్య కళానికేతన్ వ్యవస్థాపక కార్యనిర్వహ కార్యదర్శి ఎస్ఎస్ దావూద్ మాట్లాడుతూ తబలా సుబ్బన్నగా పేరుగాంచిన సంగీత విద్వాంసుడు కళా హృదయుడు నిస్వార్థంగా కళలను ప్రోత్సహించే విషయంలో ఎటువంటి భేదం లేకుండా కళాకారులను తయారు చేయడంలో ముందుండే వ్యక్తి ని కోల్పోవడం నిజంగా మేమందరం చాలా బాధపడుతున్నటువంటి విషయం. అయినా ఆయన నేర్పించినటువంటి సంగీత అక్షరాలు మా హృదయంలో నిరంతరం ఉంటాయని కల బ్రతికున్నంత వరకు కళాకారుడిగా వై సుబ్బన్న కళాకారుల హృదయాలలో నిలిచి ఉండాలని ఆయన ఆశయాన్ని మేము ముందుకు తీసుకుపోతామని పేద కళాకారులను ఆదరిస్తామని సుబ్బన్న గారి పేరు పై ఉచిత కళా ప్రదర్శనలు కూడా ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని వారు ఈ సందర్భంగా ఆయనతో ఉన్నటువంటి అనుబంధాలను ఆయనతో గడిపినటువంటి క్షణాలను నెమరు వేసుకున్నారు. ఆయనకు అన్నమాచార్య కళానికేతన్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిష్య బృందం సహచరుల కళాకారులు అయినటువంటివినయ్ కుమార్, శర్మ, డేవిడ్, బి ప్రసాద్, కొండయ్య దండా చెన్నయ్య, రాజా, శ్రీనివాసులు వర్మ, గురవయ్య రాజమ్మ ,సుజాతమ్మ ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు. రాబోవు దినాల్లో మరిన్ని సంగీత కార్యక్రమాలు నిర్వహించి ఆయన ఆత్మకు నిజమైన నివాళి అర్పిస్తామని అన్నారు.

## వందశాతం లక్ష్యం సాధించాలి

**డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్**



**కేవి.పల్లె, మే 18 ప్రభాతవార్తః**

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో వందశాతం లక్ష్యాలు సాధించాలని అన్నమయ్యజిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. జాతీయ ఆరోగ్యమిషన్ కార్య క్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా గురువారం డాక్టర్ లోకవర్ధన్ మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై ఎన్‌సీడీ సీడీ సర్వే, ఆరోగ్యశ్రీ లోని ఏఎన్ఎమ్ ఫీడ్బ్యాక్, వెక్టార్ కంట్రోల్‌హైజీన్ ఆఫ్ ఆర్‌సీహెచ్, పోర్టల్ నిర్వహణ, అనిమియా ముక్త్ భారత్ గ్రామ పారిశుద్ధ్య పోషణ, జన ఆరోగ్య సమితి ఖాతాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వందశాతం లక్ష్యం పూర్తిచేసే దిశగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని కోరారు. అనంతరం డ్రగ్స్ స్టోర్సు ను తనిఖీచేశారు. బిన్ కార్డ్సును పరిశీలించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ, అతిసార కేసులు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన సెలెన్ బాటిల్స్ స్టాకు నిల్వ ఉంచుకోవాలని ఫార్మసిస్టు రమణిని ఆదేశించారు. ప్రతి గ్రామ సచివాలయంలో అంగన్‌వాడీ కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా నిల్వ ఉంచుకోవాలని గ్రామ వలంటీర్లు ఆశకార్యకర్తలు దగ్గర కూడా స్టాక్ ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గిరిధర్‌రెడ్డి, మహమ్మద్‌రఫీ, భాగ్యలక్ష్మీ, ఆరోగ్య పర్యవేక్షకులు స్టాఫ్‌నర్సులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు మెడికల్, వ్యక్తిగత బీమా సౌకర్యం

**కడప లీగల్, మే 18, ప్రభాతవార్త:**

న్యాయవాద వృత్తి చేపట్టి వివిధ కోర్టులలో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులకు గ్రూప్ మెడీక్లైం పాలసీతో పాటు వ్యక్తిగత ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తూ ఏపీ బార్ కౌన్సిల్ ఉత్తర్వులు ఆయా న్యాయవాద సంఘాలకు పంపారు. ఈ గ్రూప్ మెడీక్లైం బీమా వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కూడా వర్తిస్తుంది. ఈ బీమా 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను వర్తిస్తుంది. పై బీమా ప్రతి న్యాయవాదికి వర్తించాలన్నఉద్దేశంతో ఏపీ బార్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కలిసి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. న్యాయవాదికి, వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ బీమా వర్తిస్తుంది. న్యాయవాదితో పాటు వారి కుటుంబంలోని ముగ్గురికి ఈ సౌకర్యం వర్తిస్తుంది. న్యాయవాదితో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలకు కూడా ఈ బీమా వర్తిస్తుంది. న్యాయవాద కుటుంబాలకు రూ.2, రూ.3 లక్షలు, వ్యక్తిగత బీమా రూ.10లక్షలు వర్తిస్తుంది. న్యాయవాది తీసుకొనే బీమా విలువ ఏడాదికి రూ.3వేలు చెల్లిస్తే వారి కుటుంబానికి రూ.2లక్షలు మేర వైద్య సౌకర్యాలు, రూ.10లక్షలు వ్యక్తిగత బీమా వర్తిస్తుంది. అలాగే న్యాయవాది బీమా కోసం ఏడాదికి రూ.4,700 చెల్లిస్తే న్యాయవాద కుటుంబానికి రూ.3లక్షలు వైద్య ఖర్చులు, రూ.10లక్షలు బీమా వర్తిస్తుంది. ఈ పాలసీ 70 సంవత్సరాల వయసు గల న్యాయవాదులు అర్హులు. న్యాయవాది భార్య, వారి పిల్లలకు 25 సంవత్సరాలు వచ్చేంత వరకు ఈ బీమాకు అర్హులు. న్యాయవాది భార్యకు సాధా రణ కాన్పు ఖర్చుకు రూ. 25వేలు, సిజేరియన్ వైద్య ఖర్చులకు గాను రూ.40 వేలు పొందేందుకు అర్హులన్నారు. ఈ బీమా ప్రభుత్వం గుర్తింపు పొందిన అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వర్తిస్తుందన్నారు. ఈ మెడీక్లైం పాలసీ దరఖాస్తు చేసు కునే న్యాయవాదులు మే 12 నుంచి జూన్ 10వ తేదీ వరకు బార్ కౌన్సిల్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క న్యాయవాది సద్వినియోగం చేసుకొని కుటుంబ, కుటుంబ సభ్యుల బీమా భరోసా కల్పించు కోవాలని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి జాన్ కెనెడీకోరారు.

## పురుగు మందుల దుకాణం తనిఖీ

**జమ్మలమడుగు, మే 18, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామంలో ఉన్న పురుగు మందుల దుకాణాల్లో గురువారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా ఉంచు కోవాలని ఓ ఫామ్‌లు అప్డేట్ చేసుకోవాలన్నారు. రైతులకు విక్రయించిన మందు లకు రషీదు ఇవ్వాలని ఆదేశించారు. లైసెన్సు లేకుండా వ్యాపారం చేసిన వారి పైన కేసులు నమోదు చేస్తామన్నారు. పురుగు మందుల దుకాణాదారులు ఎరు వులను, మందులను అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు రామ సుందర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కేవి.పల్లె, మే 18 ప్రభాతవార్తః**



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నా రు. గురువారం మండలంలోని గర్నిమిట్ట ఎంచాయతీ పోతిరెడ్డిగారిపల్లె, మోటుపల్లె వాండ్లపల్లె పంచాయతీ రాళ్లహరిజనవాడ, పెదకంటిపల్లె, గాజులపల్లె, నారేవాండ్లపల్లె, గోదావాండ్ల పల్లె, బలిజపల్లె గ్రామాలలో గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వ హిం చారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సీఎం రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కంకణం కట్టు కున్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జడ్పీ టీసీ గజ్జల శ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య వివిధ గ్రామాల సర్పంచిలు, వైసీపీ నాయ కులు,

**e-procurement tender notice**

**Rajampet Municipality**

| S.No. | 'e' - Procurement Notice No. | Number works | of Estimate contract Value (In Lakhs) |
|---|---|---|---|
| 1. | 11/GF/DEE/AE/2023 -24 tp 12/GF/DEE/AE/2023 -24 & 13/SDRF/GF/DEE/AE/2023-24 | 3 | 11.38 |
| 1) | Bid document download start date | 19-05-2023 10.00 AM | |
| 2) | Bid document download end date | 02-06-2023 3.00 PM | |
| 3) | Last date of receipt of Tendr | 02-06-2023 3.30 PM | |

Furter details can be seen @ 'e' - Procurement Market Place in https://tender.apeprocurment. gov.in/.
Contract No. 9989051971

Commissioner
Rajampet Municipality.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు

– ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ ఇబ్రహీం

ప్రొద్దుటూరు క్రైం, మే 18, ప్రభాతవార్త:



మండు వేసవిలో ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలను గురు వారం ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ ఇబ్రహీం ప్రారంభించి ప్రజలు, ఆటో డ్రైవర్లు, వాహనదారులకు చల్లని మంచినీరు, మజ్జిగ అంద జేశారు. ప్రజలకు వివిధ రూపాల్లో సేవ చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నిరంతరం శాంతి భద్రతల పర్యవేక్షణలో బిజీగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కు, ఏఎస్పీ ప్రేర్ణ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్పందనలోని అర్జీలు పరిశీలన

పెండ్లిమర్రి, మే 18, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం మాచ నూరు గ్రామ సచివాలయంలో గురువారం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందన కార్య క్రమం తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు మండల అభివృద్ధి అధికారి అల్తాఫ్ హుసేన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న సర్పంచ్

కలికిరి, మే 18, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంట పంచాయతీకి చెందిన సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పంచాయతీలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నారు. పంచాయతీలోని గ్రామాల్లో ప్రతి నిత్యం పర్యటిస్తూ గ్రామాలలో ఏ చిన్న సమస్య లు తలెత్తినా వెంటనే స్పందిస్తూ అధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. వేసవిలో మంచి నీటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలలో భాగంగా జేజేఎం పథకం నిధులతో అధికారుల సహకారంతో కొత్త బోర్లు వేయించి కొత్త మోటార్లు ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించారు. పంచాయతీలోని పాత హరిజనవాడ, నడింపల్లె గ్రామాల్లో మోటార్లు మరమ్మతులకు గురి కావడంతో వాటిని మరమ్మతులు చేయించి పైపులైన్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. గ్రామాల్లో సమస్యలపై ప్రజల నుంచి పిలుపు వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించడంతో సర్పంచ్ సేవలపై గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నేడు కాత్యాయిని విశ్వేశ్వర స్వామికి పూజలు

పెద్దతిప్పసముద్రం మే 18, ప్రభాతవార్త



శుక్రవారం రోజున అమావాస్య శివలింగమునకు చింతామణి తాలూకా దిగువుకోట వెలసిన విశ్వేశ్వర స్వామి ఆలయంలో సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం నుంచి భక్తుల సమక్షంలో జరిగే శివలింగమునకు పంచా మృతాభిషేకం. ఏకదశవార రుద్రాభిషే కం. గణపతి హోమము రుద్రహోమం. పూర్ణా హుతి. మహా మంగళహారతి కార్యక్రమాల అనంతరం ఆలయానికి చేరిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదా వితరణ జరుగుతుందని ఆలయంలో జరుగుతున్న కార్యక్రమానికి పిటిఎం శివా లయం నిర్వాహకులు సనగరం పట్టాభి రామయ్య. బి. కొత్తకోట పట్టణానికి చెందిన ఆకుల మల్లికార్జున. కైవారం గ్రామానికి చెందిన కే. ఎం .శ్రీనివాసులు వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అధికారుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

స్పందనలో ఎంపిడిఓ హరినారాయణ

గోపవరం,మే 18 ప్రభాతవార్త;



అధికారుల సహకారంతోనే గ్రామీణాభివృద్ధ సాధ్యం అవుతుందని ఎంపిడిఓ హరినారాయణ అన్నారు. మండలంలోని బేతాయిపల్లె సచివాలయంలో గురువారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యా శాఖల అధికారుల పనితీరు పట్లా హర్షాన్ని వ్యక్తం చేసారు. ప్రదానంగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలన్నారు. ప్రజలనుంచి పలు రకాలైన సమస్యలతో కూడిన వినతి పత్రాలను స్వీకరించామన్నారు. ఏఓ అరవిం ద నాయక్ మట్లాడుతూ వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందేందుకు రైతులు ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు. ఈఓపి ఆర్డి హసీనా మాట్లాడుతూ మంచినీటి సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు వహించామన్నారు.మండల వైద్యాదికారిణి రత్నాలు పలు ఆరోగ్య విషయాలను ప్రజలకు వివరించారు. విద్యుత్ శాఖాదికారి చిన్నయ్య, పిఆర్ఏఈ చిట్టిబాబు,కార్యదరి ్శ శ్రీనివాసుల్‌రెడ్డి, ఏపిఎం శివప్రసాద్, ఎపిఓ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకటవ పట్టణ సిఐగా మహబూబ్‌బాషా బాధ్యతలు స్వీకరణ

మదనపల్లె క్రైం, మే 18 ప్రభాతవార్త :



మదనపల్లె ఒకటో పట్టణ సిఐగా షేక్ మహబూబ్‌బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఈదుర్‌బాషా బదిలీపై విజిలెన్స్ సిఐగా వెళ్ళారు. జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు ఆదేశానుసారం రాయచోటి నుంచి మహబూబ్‌బాషా ఒక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నేరాల నియంత్రణకు చర్యలు తీసుకొంటామన్నారు.

## గజవాహనంపై ఊరేగిన శ్రీవారు

బి.కొత్తకోట, మే 18, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలంలోని గట్టు గ్రామంలో వెల సిన శ్రీప్రసన్న స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్స వాలలో భాగంగా గురువారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీవారు గజవాహనంపై గట్టు గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గట్టు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉత్స వాలలో పాల్గొన్నారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం రాత్రికి స్వామి వారి కల్యాణోత్స వం గరుడ సేవా కార్యక్రమాలు, శనివారం మధ్యాహ్నం రథోత్స వం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మిత్రబంధం - అభ్యుదయ ఆనందం

ప్రొద్దుటూరు మే 18, ప్రభాతవార్త



పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా గురువారం 38 మంది విద్యార్థులు హాజరయ్యారు. విశ్రాంత తెలుగు పండి తుడువి.యం భాస్కరాజు మాజీ వైమానికదళ ఇంజనీరు వెంకట కొండయ్యలు ముఖ్యఅతిధులుగా విచ్చేశారు వియం.భాస్కరరాజు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ మహాభారతంలో, ద్రోణుడు బాల్యమిత్రులు కాని ద్రుపదుడు ద్రోణుని అవమానించాడు. ద్రోణుడు అవమానానికి ప్రతీకారం చేయాలని భావించాడు దైవాను గ్రహం వల్ల కురు పాండవులకు గురువై అర్జుమని జగదేకవీరునిగా తీర్చిదిద్దా డ నన్నారు. ఇందులో అల్లీమని శ్రద్ధాభక్తి నిరంతర సాధన అతనిని లోకైకవీరు నిగా మార్చాయన్నారు. ఈ నాటి వేసవిడిది కార్యక్రమంలో పిల్లలందరూ జ్ఞానా ర్జనచేసి భావి భారత పౌరులై ప్రపంచంలో విజ్ఞా నాన్ని పెంచాలని ఆశిస్తూ మనసారా ఆశీర్వదిస్తానని పేర్కొన్నారు. వెంకటు కొండయ్య విద్యార్థులకు గ్రామర్ భోదించారు. కార్యక్రమంలో యోగా టీచర్లు శ్రావణి, వెంకట సుబ్బమ్మ గ్రంధాలయ రికార్డు అసెస్టెంట్ ఇబ్రాంసాహెబ్ జిరాఫీచెస్ కోచ్ తేజస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు న్యాయం చేయండి

జగనన్నకు చెబుదాం 1902కు ఫిర్యాదు

ప్రొద్దుటూరు మే 18, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని కొర్ర పాడు రోడ్డు మున్సిపల్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న మున్సిపల్ స్థలంలో వేసిన చిరు వ్యాపారుల షెడ్లను తొలగించి వారి జీవనో పాధికి లేకుండా చేశారని తక్షణమే వారికి నష్టపరి హారం చెల్లించి తగిన న్యాయం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మున్సిపల్ స్థలం ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికంగా ఉన్నన్ని చిరు వ్యాపారులతో అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బాధితులతో కలిసి జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సీఎంకు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా జీవనోపాధి కోసం మున్సిపల్ స్థలంలో చిరు వ్యాపారులు వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తు న్నారు ఎమ్మెల్యే రాచ మల్లు స్వార్థపూరిత ఆలోచనతో వారి షెడ్లను తొలగించి వారిని రోడ్డును పడ వేశారని ఫిర్యాదు చేశారు తక్షణమే ఒక్కొక్క బాధితునికి 10 లక్షలు నష్టపరి హారం చెల్లించి తగిన న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ స్థలాన్ని ఉచితంగా ఇచ్చుటకు ఏ అధికారికి హక్కు లేదని మున్సిపల్ చట్టం చెబుతుందన్నారు. అనంతరం చిరు వ్యాపారులకు జరిగిన అన్యాయంపై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు.

## దళితులంతా ఏకం కావాలి

ప్రొద్దుటూరు అర్బన్ మే 18, ప్రభాతవార్త



మన ఎస్సీ, ఎస్టీ ఓట్లను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన బివైఎస్. జగన్ మోహన్ రెడ్డిబి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం, అదే దళిత సామాజికవర్గాలకు రక్షణ కల్పించకుండా ఎస్సీ, ఎస్టీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ గుంటూరులో దళిత యువతులు బిరమ్య, స్నేహలత,బి పులివెందులలో బినాగమ్మ,బి మాస్క్ అడిగినందుకు బిడాక్టర్ సుధాకర్,బి ఇసుక అక్రమాలపై పోరాడినందుకు బివరప్రసాద్,బి మాస్క్ వేసుకోలేదని బికిరణ్,బి మీ అవినీతిని ప్రశ్నించినందుకు బిడాక్టర్ అనితారాణి,బి జె-బ్రాండ్ లిక్కర్ గురించి మాట్లాడినందుకు ఓమ్ ప్రతాప్‌లను అతి కిరాతకంగా హత్యలు, అత్యాచారాలు చేయిస్తూ, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని దారుణంగా చంపి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుకు పాలభిషేకాలు చేసి ఊరేగిం చడం, ఇదియేమి దారుణమని అడిగిన దళితుల భూములు లాక్కోవడమే కాకుండా రివర్సులో మనపైనే ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు పెడుతూ దుర్మార్గపు పాలన సాగిస్తూ, బితెలుగుదేశంపార్టీబి హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగంలా సాగితే, నేడు మనకు రావలసిన మన కార్పోరేషన్లకు రూపాయి కూడా యివ్వకుండా దళిత ద్రోహానికి పాల్పడుతూ దళిత శాసన సభ్యులను, మంత్రులనూ మీ ప్యాలెస్ గేటు బయటే నిలబెట్టి అవమాన పరుస్తూ, మా ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను అంది స్తామనే హామీని తుంగలోతొక్కి మాపై రకరకాల కారణాలు చూపించి దాదాపు 4 లక్షల మంది దళితుల విద్యుత్ కనెక్షన్లు నిర్దాక్షిణ్యంగా తొలగించి మాట తప్పి మడమతిప్పిన యీ ప్రభుత్వానికి చరమ గీతం పాడేందుకు దళితులంతా ఏకం కావాలని స్థానిక హోమస్ పేటలోని ఎస్సీ కార్యాలయంలో పిలుపు నిచ్చిన యీ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బినాసారి లక్ష్మీనరసింహా, బి జమ్మలమడుగు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బియస్. హనుమంతు నాయక్, బి కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బిమలిగేలి మల్లికార్జున,బి కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు బిగోమేధికమ్ సుదర్శన్,బి ఎస్సీ నాయకులు బిజి.విమల్ కుమార్, పల్లె మెసెక్, యమ్వీ సురేష్‌బి పాల్గొనడం జరిగింది.

## చలివేంద్రాల ఏర్పాటుకు ఎస్‌పి శ్రీకారం

కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:



మండు వేసవిలో ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బాటసారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్ల పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో గురువారం ఆయా పోలీసు అధికారులు చలివేంద్రాలను ప్రారంభించారు. నిరంతరం మజ్జిగ, శుద్ధి చేసిన చల్లటి మంచి నీరు అందించేలా ఏర్పాట్లు చేసి దాహార్తులకు అందజేశారు. పోలీస్ శాఖ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ప్రజలకు వివిధ రూపాల్లో సేవ చేయడమే తమ లక్ష్య మని పోలీసు అధికారులు తెలిపారు. నిరంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో బిజీగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న జియాఉద్దీన్

కడప వైద్యవిభాగం, మే 18, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్రలో భాగంగా గురువారం నంద్యాల జిల్లాలోని కానలగ్రామంలో నారా లోకేష్‌ను తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్ కలిశారు. అనంతరం ఆయన పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో రేపు ఈఆర్ఎస్ఈఎం-2023

ప్రొద్దుటూరు క్రైం, మే 18, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో 19, 20 తేదీల్లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇంజినీరింగ్ రీసర్చ్ ఇన్‌స్పైర్స్, ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం ప్రారంభోత్స వం జరుగుతుందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి.రంగజనార్ధన (వైస్ ఛాన్స లర్ జేఎన్‌టీయూఏ) గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ ఉషానటేషన్ (ఎన్ఐటీటీటీఆర్) చెన్నై, కీ నోట్ స్పీకర్‌గా ప్రొఫెసర్ ఎల్ఎం. పట్నాయక్ (సీనియర్ సైంటిస్ట్) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టడీస్-బెంగళూరు హాజరవుతారని ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి తెలిపారు.

## ముగిసిన కోటకొండ గంగమ్మ జాతర

తంబళ్లపల్లె, మే 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ పరిచీన్నిజిధిలోని కోటకొండ గంగమ్మ జాతర గురువారం వైభవంగా ముగిసింది. బుధవారం రాత్రి ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున చాందిని బండ్ల మెరవన్లు, బాణాసంచా, ప్రత్యేక వాయిద్య బృందాలు, కీలుగుర్రాలు, గిరిగి నృత్యాలు, చెక్క భజనలు, కోలాటాలు, పిల్లన గ్రోవి వాయిద్యాలు, పోతుల రాజు విన్యాసాలతో చాందినీ బండ్లు కోట కొండ గంగమ్మ తల్లి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి జన సందోహాన్ని అలరిం చాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు దీఉ బాణాలు సమర్పించి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు, సహస్రనామార్చన జరిపించి మొక్కులను తీర్చుకున్నారు. జాతరకు వేదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కార్య క్రమాలలో సర్పంచ్‌లు శ్రీనివాసులు, నీలూఫర్, ఎంపీటీసీలు సరోజమ్మ, కరీం, కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, ఎంపీపీ భర్త నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వై.వి.రమణారెడ్డి, బీసీ నాయకుడు రామ్మూర్తి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేంద్రరెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెగిన విద్యుత్తు సర్వీస్ వైరు.. తప్పిన ప్రమాదం

తంబళ్లపల్లె, మే 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం ఉదయం ఓ లారీ ప్రయాణిస్తూ విద్యుత్తు సర్వీస్ వైర్‌కు తగిలి తెగిపడడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో జరిగింది. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు, పెద్దమండెం రహదారి, ములకల చెరువు రహదారి, తంబళ్లపల్లె ప్రధాన రహదారి, తంబళ్లపల్లె పాత బస్టాండు, మల్లయ్యకొండ ప్రధాన రహదారి, మదనపల్లె రహదారిలో విద్యుత్తు సర్వీస్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండడంతో భారీ వాహనాలు వచ్చిన సమయంలో సర్వీస్ వైర్లు తెగిపడడం ఆనవాయితీగా మారింది. మదనపల్లి నుంచి మల్లయ్య కొండకు నిత్యం అభివృద్ధి పనుల నిమిత్తం భారీ వాహనాలు, వేరుశనగ కాయల లోడ్లు, వరి పొట్టు, వరి గడ్డి, వేరుశనగ చెక్కతో వెళ్తుంటాయి. ఈ సందర్భంగా పలు మార్లు వైర్లు తెగిన సంఘటనలు జరిగినా విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తం కాకపోవడం విచారకరం. ఇప్పటికైనా విద్యుత్తుశాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి తంబళ్లపల్లె మండల కేంద్రంలోని అన్ని ప్రధాన రహ దారుల్లో విద్యుత్తు వైర్లు ఎత్తు పెంచకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాక తప్పదు.

## టిడిపి నియోజకవర్గ నాయకుల సమావేశం

మదనపల్లె. మే 18 ప్రభాతవార్త:



మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రజలు పడుతున్న సమస్యలపై, వృద్ధులకు ఫించన్ల తొలగించడం, పారిశుద్యం లోపించడం వంటివాటిపై చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, కత్తి లక్ష్మన్న, ఆర్‌జె. వెంకటేష్, కాటకొండ మధుబాబు, మోడెం సిద్దప్ప, సాకే క్రిష్ణ మూర్తి, రామాంజనేయులు, దాదు, సికిందర్, విజయమ్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోంగార్డుల ఐకమత్యం భేష్

హోంగార్డులను అభినందించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:



కడప టుటౌన్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డు మధురకుమారికి తోటి హోంగార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హోంగార్డులందరూ ఒక రోజు వేతనం రూ.4,16,060 సాయం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఈ అమౌంట్‌ను చెక్ రూపంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు ముందుకు వచ్చి సాయం చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్ నాయక్, హోంగార్డుల వెల్ఫేర్ అసో సియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు మే 18, ప్రభాతవార్త



రాజుపాలెం మండలం తొండలదిన్నె గ్రామానికి చెందిన బి మధు పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితురాలు కుమారి రూప సహకారంతో ప్రొద్దుటూరు మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ శూలం లక్ష్మీదేవి మాట్లా డుతూ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు పుట్టిన రోజులు పెళ్లి రోజులకు పార్టీల పేరుతో డిన్నర్ల పేరుతో వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ ఇలా వృద్ధులకు అన్నదానం చేయాలని కోరారు.

## పెన్షనర్స్‌దారులు ఈకేవైసి చేయించుకోవాలి

మదనపల్లెక్రైం, మే 18 ప్రభాతవార్త :

ప్రభుత్వ పించన్‌దారులు ఈనెల 21లోపు ఖజానా కార్యాలయంలో ఈకేవైసి చేయించుకోవాలని ఏపి పెన్షనర్స్ అసోసియేషన్ మదనపల్లె అధ్యక్షులు బిటి.నరసింహులు ఖజానా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రెడ్డప్పలు సంయక్త ప్రకటనలో తెలిపారు. ఫించన్‌దారులు తప్పకుండా ఈకేవైసి చేసుకోవాలని లేకుంటే ఫించన్ పంపిణీలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఆదివారం కూడా ఖజానా కార్యాలయం పనిచేస్తుందని పెన్షనర్స్ తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తా..

– లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి

లక్కిరెడ్డిపల్లె, మే 18, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో అన్ని విధాలా కృషి చేస్తానని మార్కెట్ యార్డు ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో పాలక మండలి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి పాలక మండలి సభ్యు లు సహకారం తప్పనిసరి అన్నారు. మార్కెట్‌యార్డులో ఇచ్చిన టార్గెట్‌కు మించి ఆర్థికంగా ముందున్నామన్నారు. అదనపు షెడ్‌లు ఏర్పాటు చేసి కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు చేరువగా మార్కెట్‌ను వినియోగించుకోవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. రాయల సీమలోనే లక్కిరెడ్డిపల్లె మార్కెట్‌యార్డు 3వ స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో మొదటి స్థానం ఉంచడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. వ్యాపారస్థులకు అనుకూలంగా ఉండడానికి గాలివీడు టౌన్ ప్రాంతంలో గోడౌన్‌లు ఏర్పాటుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రిజర్వేషన్ పాస్ చేయిస్తామన్నారు. పశువులు సంత ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలలా చూస్తామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ జయరాణి, సరస్వతిపల్లె సింగల్ విండో ప్రెసి డెంట్ పెద్దిరెడ్డి రామాపురం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అయోధ్యపరం నాగభూషణ్‌రెడ్డి, ఎంపీటీసీ సూరం వెంకట సుబ్బారెడ్డి, ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజ నేయులు, ఇన్‌ఛార్జి మార్కెట్ కమిటీ సెక్రటరీ మధన్‌మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి తోటలో డ్రిప్ సౌకర్యం ఉపయోగకరం

– ఉద్యానశాఖాధికారిని నాగమణి

లక్కిరెడ్డిపల్లె, మే 18, ప్రభాతవార్త:



మామిడి తోటలో డ్రిప్ సౌకర్యం ఉపయోగకరంగా ఉంటుందని లక్కిరెడ్డిపల్లె ఉద్యానశాఖాధికారిని టి.నాగమణి పేర్కొన్నారు. ఉద్యానశాఖ, సూక్ష్మనీటి సాగు పథకం సంచాలకులు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాలకు సంబంధించిన రైతు భరోసా కేంద్ర సిబ్బందికి అనంతపురం గ్రామంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖాధికారిని నాగ మణి మాట్లాడుతూ అవసర మైన ప్రతి రైతుకు డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం రైతు భరో సా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎండీసీ చంద్రశేఖర్ సూక్ష్మనీటి సాగు వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు సూక్ష్మసాగు పరికరాలకై దరఖాస్తు చేసే విధానం, ప్రాథమిక తనిఖీ, పూర్తి స్థాయి తనిఖీలు చేసే విధానం, ఫర్టిగేషన్ విధానం, ఇతర సాగునీటి యాజ మాన్య పద్ధతులపై పూర్తిస్థాయిలో మెళకువలు తెలియజేశారు.కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లె రామాపురం రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతులపై అనుమానాలను నివృత్తి చేయాలి

కడప ఎడ్యుకేషన్, మే 18, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యావాఖ విడుదల చేసిన ఉపాధ్యాయ పదోన్నతుల మార్గదర్శకాలు, షెడ్యూల్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని ఏపీటీఎఫ్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. పాత ప్రభుత్వ ఉత్తర్వు 12 ప్రకారం అర్హతలను నిర్ణయిస్తే తదుపరి మార్పులు చేర్పుల ద్వారా వచ్చిన అర్హతల ద్వారా ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరిస్తారో తెలపాలని కోరారు. హైస్కూలు, హైస్కూలు ప్లస్‌లో పని చేసే స్కూలు అసిస్టెంట్‌ల హోదాలలో మార్పులు ఉండాలని కోరారు. దీనిపై ఉన్న అభ్యంతరాలను పరిశీలించి జూనియర్ లెక్చరర్ల స్థాయి పోస్టులు హైస్కూలు ప్లస్‌కు మంజూరు చేసి పపదోన్నతులు, ఎఫ్ఆర్ 22బి, పే ఫిక్సేను చేపట్టాలని డిమాండ్ చేశారు. హైస్కూలుకు ఆప్షన్ ఇచ్చిన స్కూలు అసిస్టెంట్లు తాజా బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చా లేదా వీరి ఖాళీలను బదిలీలలో చూపిస్తారా లేదా అన్న అనుమానాన్ని కూడా నివృత్తి చేయా ల్సిన అవసరం ఉందని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఈశ్వర చంద్ర, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తాజా సీనియారిటీ జాబితాతో తిరిగి విల్లింగ్‌తో ఎస్‌ఏ పదోన్నతులిస్తే ఇప్పటికే పదోన్నతుల ద్వారా వర్క్ అడ్జెస్ట్ మెంట్ కింద పని చేస్తున్న ఉపాధ్యాయులకు కొందరికి పదోన్నతులు రావన్నారు. స్కూలు అసిస్టెంట్ల విల్లింగ్ పదోన్నతుల ప్రక్రియ రద్దు చేసి కేడర్ బదిలీలు అయిన వవెంటనే విల్లింగ్, ప్లేస్‌మెంట్ పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని కోరారు. లేకపోతే ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురికావాల్సి వస్తుం దన్నారు. కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

చాపాడు మే 18, ప్రభాతవార్త



అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేనని ఎమ్మెల్యే ఎస్. రఘురామి రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సోమాపురం గ్రామపంచాయతీలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమాపురం గ్రామపంచాయతీలో 12 కోట్లతో అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండు పంటలకు నీరు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వందేనని అన్నారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి స్వతంత్రంగా పోటీ చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేసినా టిడిపికి ఓటమి తప్పదు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చాం అందుకే మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ప్రజల దగ్గరకు ధైర్యంగా వెళుతున్నామన్నారు. నియోజకవర్గంలో ఆయకట్టు సమీపంలోని పంట పొలాలకు వెళ్లేందుకు అనువుగా ఆయకట్టు వెంట రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు 2312 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు. టి. లక్ష్మయ్య. గ్రామ సర్పంచ్ ఎర్రగుడి శ్రీనివాస్ రెడ్డి. అన్నవరం రామ్మోహన్ రెడ్డి. సోమల మహేశ్వర్ రెడ్డి. మాడూరు వినయ్‌కుమార్ రెడ్డి. వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత హనీఫ్ వైసీపీలో చేరికకు రంగం సిద్ధం

కలికిరి, మే 18, ప్రభాతవార్త:



తెదేపా రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ వైసీపీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు మండలంలో జోరుగా ప్రచారం సాగుతోంది. షేక్ హనీఫ్ కరోనా సమయంలో కలికిరి మైనార్టీ జేఏసీని ఏర్పాటు చేసి కరోనాతో మృతి చెందిన వారికి కలికిరి మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో అంతిమ కార్యక్రమాలు జరి పించారు. మృతుల దగ్గరికి తమ కుటుంబ సభ్యులే రాని సమయంలో హనీఫ్ బృందం అంతిమ కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందారు. ఆయన సేవలను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం హనీఫ్‌ను అభినందించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. షేక్ హనీఫ్ పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉండడంతో హనీఫ్‌కు రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఇటీవల టీడీపీ యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో హనీఫ్ తన అనుచరులతో పాల్గొని యువగళం కార్య క్రమాన్ని కూడా విజయవంతం చేయడం జరిగింది. కానీ ఇటీవల హనీఫ్‌పై తెదేపాకు చెందిన మైనార్టీ నాయకులే దాడికి పాల్పడి మళ్లీ హనీఫ్, అతని అను చరులపై కేసులు పెట్టడం జరిగింది. దీంతో హనీఫ్‌కు టీడీపీ నాయకుల సహాయ సహకారాలు అందకపోవడంతో మనస్తాపానికి గురైన ఆయన వైసీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే ప్రమాదాలు దూరం



**పులివెందుల రూరల్, మే 18, ప్రభాతవార్త ః**

ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే ప్రమాదాలు దూరమవుతాయని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. పులివెందులలోని ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో గురువారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ వెంకటేశులు, ట్రాఫిక్ ఎస్సై హాజీవల్లి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, విపరీతమైన వేగంతో వాహనాలు నడపడం, అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**పులివెందుల, మే 18, ప్రభాతవార్త ః**

పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పబ్లిక్‌హెల్త్ ఎస్‌ఈ శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డిలు గురువారం పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను వారు చూశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించి కమీషనరు ఛాంబర్‌లో ఏఈలతో మాట్లాడారు. పట్టణంలో నీటి సరఫరా, లైట్ల నిర్వహణ, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, తదితర వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు ప్రతిరోజు నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఓబన్నపేటలో ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్



**కొండాపురం, మే 18, ప్రభాతవార్త ః**

కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఓబన్నపేట గ్రామంలో గురువారం ఫ్యామిలీడాక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. డాక్టర్ వై.సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక, స్వల్పకాల్పిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గర్భవతులు, బాలింతలకు పరీక్షలు చేసి తగిన ఆరోగ్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో బాలనరసింహులు, పీహెచ్‌ఎన్ కళావతి, విజయ్‌కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటరు బండి రాజ్‌కుమార్, డ్రైవరు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది



**ఓబులవారిపల్లె, మే 18, ప్రభాతవార్త:**

ఏపీ సీఎం సారథ్యంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన అధికారుల సమక్షంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల వారికి ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. వికలాంగ, వృద్ధాప్య, కాపు నేస్తం, జగనన్న ఆసరా, అమ్మఒడి, తదితర బృహత్తర కార్యక్రమాల్లో భాగంగా అందరికీ అర్హులైన వారికి పింఛన్లు, ప్రజా సంక్షేమాల రూపంలో నేరుగా వారి ఖాతాలో నగదు జమ అయ్యేలా వాలంటీర్ల ద్వారా పనులు చేయడం రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. ముఖ్యంగా ప్రజల సమస్యలు శాఖాపరమైన అధికారులు చొరవ చూపి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అన్ని పంచాయతీల్లో సమస్యలు లేకుండా, జగనన్న కాలనీల పనితీరు,ఉపాధి హామీ పనులు ఎప్పటికప్పుడు సేకరించి అధికారులు సమస్యల పరిష్కారంలో దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఎండీవో విజయారావు, ఉప ఎంపీపీ గౌరీశంకర్‌రాజు, సుమిత్ర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## 22న జడ్పీ సర్వసభ్య, డిఆర్సీ సమావేశాలు

**కడప, మే 18 ప్రభాతవార్త :**

ఈ నెల 19న జరగవలసిన జెడ్పీ సర్వసభ్య సమావేశం, జిల్లాస్థాయి రివ్యూ కమిటీ (డీ.ఆర్. సి.) సమావేశాలను.. అనివార్య కారణాల వల్ల ఈ నెల 22వ (సోమవారం) తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ముఖ్య ప్రాణాళికాధికారి వెంకట్రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 9.00 లకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని, జెడ్పీ ఛైర్మన్ అధ్య క్షతన జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు.. కలెక్టరేట్ లో జరిగే.. వైఎస్ఆర్ జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డి.ఆర్.సి.) సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ తో పాటు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని సీపీవో ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏపీఎండీసీకి అప్పు ఎప్పుడైనా ముప్పే..

(మొదటి పేజీ తరువాయి)

తిరుగుతూ రాజకీయ ఒత్తిడి నాయకులతో ఫోన్లు, లెటర్లతో సిఫారసు చేస్తున్నట్లు సమాచారం. అయితే అన్ని విధాలా సంబంధిత ఉన్నతాధికారులు పునరాలోచించే అప్పు ఏపీఎండీసీ సంస్థకు ఎప్పుడైనా ముప్పే అని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారం అనగా అప్పులు ఇవ్వడం, ఆ తరువాత రికవరీ చేసుకోవడం వ్యాపార లావాదేవీలకు ఎంతో సుగుమమార్గం. అయితే మంగంపేటలో కొందరు అప్పులు ఇచ్చినా వాటిని తిరిగి కట్టక కొన్ని కంపెనీలు ఇప్పటికీ లక్షల రూపాయలు మరియు కోట్లాది రూపాయలు బకాయిలు ఉన్నాయని అందువల్ల అధికారులు పునరాలోచించి మంచి నిర్ణయాలు తీసుకొని వ్యాపార లావాదేవీలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అతిగా మద్యం సేవించి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:**

కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అంభాభవానీ నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న మంగళివీధిలో గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందాడు. ఉదయం 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మద్యం మత్తులో ఆ ప్రాంతంలో పడిపోయాడు. సాయంత్రం సమయానికి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో కడప వన్‌టౌన్ ఎస్సై సిద్దయ్య తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. అతని ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు సెల్ నెంబరు 9121100510, ఎస్సై సిద్దయ్యకు సమాచారం లేదా నేరుగా సంప్రదించాలని తెలిపారు.

## రాజకీయాలను ప్రక్కన పెట్టి ప్రజాసేవలో పోటి పడదాం - రాచమల్లు



**రాజుపాళెం, మే18, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను పరిష్కరించుటలో,సమాజసేవలో పోటి పడాలని రాజకీయాలను ప్రక్కబెట్టి ప్రజానాయకులు ముందుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రాజకీయాలలో కొత్త వరవడి తీసుకు వద్దామని ప్రత్య ర్థులు ముందకొస్తే నేను రడీ అంటూ హితవు పలికారు.మండల పరిధిలోని అర్క వేముల గురువారం క్రిష్టియన్స్‌కు శ్మశానంనకు ఎమ్మెల్యే రాచమల్లు సొం తనిధులు అందించారు. గ్రామంలో క్రిష్టియన్స్‌కు శ్మశానవాటిక లేదని గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకొచ్చి మాకు చాలా పెద్ద సమస్యగా ఉందని పరిష్కరించాలని కొరగా స్పందిచి రెవిన్యూ అధికారులతో మా ట్లాడి పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తే ప్రభుత్వ స్థలం లేక ఫలితం దక్కక పోతే మరో మార్గం ఆలోచించి రైతు పొలంను కొనుగోలు చేసి ఇవ్వాలని నిర్ణంతీసుకొ న్నట్లు తెలిపారు.దీంతో ఆనాడు సగం డబ్బు రూ.2.5లక్ష నగదు ఇచ్చినట్లు మిగి లిన సగం రూ.2.5 లక్షలు నగదు డబ్బును నేడు అందించి వారికి శ్యాశానస్థలం సమస్యను పరిష్కరించినందుకు చాలా ఆనందంగాఉందన్నారు. మీకు ఏనా యకుడు మేలు చేసిఉంటే బాగా ఆలోచించి ఆనాయకున్ని ఎన్నుకోవాని తెలు పుతూ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైనాక 60 నెలలు రాజకీయం చేయకుండా కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పోటీ పడి మిగిలిన సమయంలో ప్రత్యర్థి పార్టీ నాయకులు ప్రజాసమస్యలు తీర్చుటకు, ప్రజాసేవలో నాతో పోటీపడి స్నేహభా వంతో గ్రామాలను ప్రశాంతంగా ఉంచటంతో పాటు ప్రజలలో ముఠాకక్షలు, భేదాభిప్రయాలు లేకుండా ప్రశాంత జీవనం సాగించుటకు నేను సిద్ధం నాతో మీరుకూడా పోటి పడి కొత్తవరువడిని సృష్టిద్దామిన పిలుపునిచ్చారు. ఈక ార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి,మాజీ మార్కెయార్డు వైస్ చేర్మేన్ సూర్యనారాయణరెడ్డి,సిద్ధి రమణారెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, బల రామిరెడ్డి,మధుసూధన్‌రెడ్డి,శివనాగిరెడ్డి,జ్ఞానానందు,తదితరులు పాల్గొన్నారు.

## తొగురుపేట సమస్యల పరిష్కారానికి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి హామీ



తొగురుపేటలో రోడ్లను పరిశీలిస్తున్న జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

**రాజంపేట అర్బన్, మే 18 ప్రభాతవార్త**

వరదబాధిత గ్రామమైన తొగురుపేటలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తొగురుపేట గ్రామంలో ఆయన పర్యటించారు. స్మశానవాటిక సమస్యను గ్రామస్థులు ఆకేపాటి దృష్టికి తీసు కెళ్లారు. జగనన్న కాలనిల్లో కనీస సౌకర్యాలు లేవని ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో పులపత్తూరు సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, తొగురుపేట సర్పంచ్ వెంకటేశ్, వైకాపా నాయకులు బీము సుబ్బారెడ్డి, సంతోష్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి




ప్రభుత్వ ఐటిఐ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నేతలు

**రాజంపేట అర్బన్, మే 18 ప్రభాతవార్త**

రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహా, సిఐటియు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్ డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ ఐటిఐ వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తంగా చాటిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగికవేధింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కంచె చేను మేసినట్లు సంఘం అధ్యక్షుడిగా ఉంటూ దారుణాలకు ఒడిగట్టారని ధ్వజమెత్తారు. మోడి సర్కార్ ఎంపిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, అఖిల్, కార్తీక్, సాయి, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు

**వేంపల్లె, మే 18, ప్రభాతవార్త ః**



వేంపల్లెలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం సీఐ జి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారుల సౌకర్యార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ఎక్కడ అవసరమైతే అక్కడ దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం మహా దానం

**బద్వేలు అర్బన్, మే 18 ప్రభాతవార్త :**



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం.

అన్ని దానాలలో కన్నా అన్నదానం మహా దానం అని జయ శిల్క్స్ అండ్ శారీస్ యజమాని దొంతంశెట్టి జయకుమార్, సతీమణి శిరీష అన్నారు. గురువారం దొంతంశెట్టి శ్యామలమ్మ 10వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం అనాథాశ్రమంలోని అనాథ వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసవీ క్లబ్ కేబినెట్ జాయింట్ సెక్రటరి దొంతంశెట్టి జయకుమార్ మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు దొంతంశెట్టి శ్యామలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉం దన్నారు. అనంతరం పలువురు వృద్ధులకు దొంతంశెట్టి శ్యామలమ్మ చిత్రపటానికి పూలు వేసి 5 నిమిషాల పాటు మౌనం పాటించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, భగవంతుని సన్నిధికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆశ్రమంలో ఉండే అనాథ వృద్ధుల బాగోగుల గురించి వారు అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో దొంతంశెట్టి వెంకట త్రిలోక్ రామ్‌చంద్, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమాజ సేవలో మానవత ట్రెజరర్ సి.వి.నాగేశ్వరరావు సేవలు అభినందనీయం

**- ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు**



మజ్జిగ వితరణ చేస్తున్న దృశ్యం, చాటకొండు వెంకట నాగేంద్రాను సత్కరిస్తున్న దృశ్యం.

**బద్వేలు అర్బన్, మే 18 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలో అనేక మంది విద్యార్థుల విద్యాభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఎంతగానో కృషి చేసిన విద్యావేత్తగా సి.వి.నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం, మాజీ సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, మాజీ వైస్ ప్రెసిడెంట్ మాలేపాటి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరి సగళా గోవిందుస్వామి అన్నారు. గురువారం మానవత సంస్థ ట్రెజరర్ మరియు ఆవోపా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సి.వి.నాగేశ్వరరావు, సతీమణి రమాదేవి మనుమడు భవదీప్ జన్మ దినోత్సవం పురస్కరించుకొని మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చాటకొండు వెంకట నాగేంద్ర, సతీమణి శ్వేత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ సి.వి.నాగేశ్వరరావు అనేక సంవత్సరాలుగా విద్యా సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగానే విద్యా బోధన చేయించి అనేక మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఎంతగానో కృషి చేశారన్నారు. అలాగే మానవత సంస్థ ట్రెజరర్‌గా, ఆవోపా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ మెంబర్‌గా, అనేక వాసవీ నిత్యాన్నదాన సత్రాల కమిటీ మెంబర్‌గా, బద్దెన కళాపీఠం ఉపాధ్యక్షులతో పాటు అనేక కమి టీలలో ఉంటూ సమాజ సేవే లక్ష్యంగా వారి వంతు సహాయ సహకారాలు అం దించడంతో పాటు ప్రజా సేవలో సి.వి.నాగేశ్వరరావు సేవలకు సాటి లేదన్నారు. వారి మనుమడి జన్మ దినోత్సవం పురస్కరించుకొని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక రోజు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సి.వి.నాగేశ్వరరావు మజ్జిగ వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన పలువురిని శాలు వాలతో సత్కరించారు. మజ్జిగ చలివేంద్రం నిర్వాహకులు చాటకొండు వెంకట నాగేంద్ర, సతీమణి శ్వేత కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లం చంద్రమౌళి, ప్రవీ ణ్, చిన్ని నరసింహ, దిండుగుర్తి సుబ్బరాయుడు, గోనుగుంట్ల సతీష్ కుమార్, గుబ్బా వెంకటేశ్వర్లు, ఉరిమి నాగేంద్ర, వల్లంకొండు అనీత్, చెక్కా అనిల్, నేలపాటి బాబు తదితరులు

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి..




**కడప వైద్యవిభాగం, మే 18, ప్రభాతవార్త:**

కడప నగరం గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, అన్ని డివిజన్లలో తమ నాయకులు, కార్యకర్తలతో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడునడు సీఎం చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజల కష్టాలు తీరుతాయని, పెరిగిన ధరలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ప్రజలు అడుగడుగునా వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెదేపా పార్లమెంటు ఆర్గనైజర్ సెక్రటరీ బుగ్రి రెడ్డయ్య యాదవ్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, కడప జిల్లా బీసీ సెల్ నాదెళ్ల దస్తగిరి, మృత్యుంజయకుంట రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపాదిహామి కూలీల బాసట

**ఎఆర్‌ఓ శ్రీనివాసులు**

**నందలూరు, మే 18 ప్రభాతవార్త**



నందలూరు గ్రామ పంచాయతి నుండి ఉపాది గ్రామసభ గురువారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉపసర్పంచ్, ఉపాది మండల ఎఆర్‌ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఉపాదిహామి పనులను ఎవరైతే రైతు ఐదెకరాల లోపుల పొలం ఉంటుందో వారికి ప్రభుత్వం నుండి ఉపాది కూలీలను పంపించి వారి పొలంలో పనులు చేయిస్తామని, ఉపాది అధికారి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతులు తమ పొలానికి సంబంధించిన పాస్‌బుక్కుతో ఉపాది ఆఫీసులో నమోదు చేసుకొంటే వారికి కూలీల ఖర్చు లేకుండా ఉచితంగా కూలీలను పంపించడం జరుగుతుందన్నారు. ఉపసర్పంచ్ ఇబ్బు మాట్లాడుతూ పంట కాలువలో సమస్యలను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. ఈ కార ్యక్రమంలో పంచాయతి సెక్రటరి శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత సాంకేతిక విద్య ద్వారా ఉపాధి పొందాలి

**డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ**




**రాయచోటి, మే 18 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలోని యువతి యువకులు సాంకేతిక విద్య ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్స్ పూ ర్తి చేసుకున్న యువతి యువకులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు కోర్స్ పూర్తి చేసుకున్న 60 మందికి సర్టిఫికెట్స్‌తో పాటు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు యువతీ యువకులు సిల్క్ అబ్ ద్వారా తమ నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి పొంది తమ కుటుంబాలకు అవసరాల నిలవాలని కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ సూచించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరి కృష్ణ సిల్క్ హబ్ కోఆర్డినేటర్ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు

## బాధ్యతతో పనిచేస్తే సిఎంకు మంచిపేరు

**వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి**

**రైల్వేకోడూరు రూరల్, మే 18 ప్రభాతవార్త**



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న వైస్ ఎంపిపి రామిరెడ్డి

బాధ్యతతో సచివాలయ సిబ్బంది ప్రభుత్వ రథసారథులు వాలంటీర్‌లు విధులు సక్రమంగా నిర్వహిస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికి మంచి పేరు వస్తుందని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లె, ఉర్లగట్టుపోడు గ్రామాలకు చెందిన గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచిపేరు రావాలన్నా, చెడ్డపేరు రావాలన్నా బాధ్యత సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల మీదే ఉంటుం దని ఆయన పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునా యుడు గద్దెనెక్కితే రాష్ట్రానికి అరిష్టం ఏర్పడుతుందని, పూర్తిస్థాయిలో వరుణ దేవుడు కనుమరుగవుతారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని, ప్రతిపక్షాలు నోరు మూసేవిధంగా వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది కష్టపడి పనిచేయాలని, ఇంతకన్నా మిమ్మల్ని కోరేదేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఉర్లగట్టుపోడు సర్పంచ్ గోపి. బొజ్జావారిపల్లె సర్పంచ్ సుబ్బయ్య, ఇఒపిఆర్‌డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

**- బిజేపి చార్జ్‌షీట్ కమిటీ మెంబర్ జయరాములు**



న్యాయమూర్తులకు వివరిస్తున్న బిజేపి చార్జ్‌షీట్ కమిటీ మెంబర్ జయరాములు

**బద్వేలు, మే 18 ప్రభాతవార్త :**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని బిజేపి చార్జ్‌షీట్ కమిటీ మెంబర్, మాజీ ఎమ్మెల్యే తిరువీధి జయరాములు అన్నారు. గురువారం అమరావతిలో హై కోర్టు జడ్జీలతో నియోజ కవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే జయరాములు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని వారన్నారు. నియోజకవర్గంలో 33 చెరువులు ఉండగా వాటి అభివృద్ధికి గానీ, వాటి పరిరక్షణను గానీ పట్టించుకో కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, దీని వల్ల రైతులు పూర్తిగా ఇబ్బందుల కు గురవుతున్నారని, చెరువుల పరిరక్షణపై దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రజా ప్రతి నిధులు అభివృద్ధిని ఆమడ దూరం చేస్తున్నారు తప్ప ప్రభుత్వాలు ఎన్నికల ముం దు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇలాంటి వాటిపై కోర్టు ద్వారా వారికి సరైన సూచనలు ఇవ్వాలని న్యాయమూర్తులకు వివరించినట్లు తెలిపారు. అలాగే రోజు రోజుకూ బద్వేలు పెరిగిపోతున్న తరుణంలో ప్రజలకు సరైన వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికే బద్వేలు మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని మండలాలలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, వాటికి విడుదలయ్యే నిధుల ద్వారా అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, బద్వేలు అభివృద్ధికి పాటుపడాలని వివరించినట్లు చార్జ్‌షీట్ కమిటీ మెంబర్ జయరాములు తెలిపారు.

## ముగ్గురు మట్కా బీటర్లు అరెస్ట్

**కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:**



కడప నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో మట్కా ఆడుతున్న ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు కడప వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డిలు తెలిపారు. వారి వివరాల మేరకు తమ సిబ్బందికి ముందుగా రాబడిన సమాచారం మేరకు గురువారం దాడులు నిర్వహించి మట్కా జూదం ఆడుతున్న షేక్ అబ్దుల్ రజాక్, వల్లపు రెడ్డి ఆంజనేయ ప్రసాద్, షేక్ మహ్మద్ అలీ అనే ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.45వేలు నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్లు రంగస్వామి, సిద్దయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రమణను పరామర్శించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, మే 18 ప్రభాతవార్త :**



చిన్నమండెం మండలం, మల్లూరు గ్రామం, గెంగిరెడ్డిగారి పల్లెలో ఉండే ఉల్లిత్తల రమణ చక్కెర వ్యాధితో బాధపడుతూ, కాలు తొలగించడంతో ఈ విషయం తెలుసుకొన్న రాయచోటి నియోజక వర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామసమస్యలపై విచారించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.